[illegible]

SL No 528

13489

శ్రీరస్తు.

కుమారశతకము.

క. శ్రీజానకీశ్వరునకును
జేజేలన్ భక్తిసలిపి ♦ చిత్తం బలరన్
నే జెప్పుదు గొన్ని నీతుల
నీ జగమున బాలకులకు ♦ నెలమి కుమారా! 1

—:తల్లి దండ్రులపై భక్తి:—

క. పొద్దుబొడువకను నిత్యము
నిద్దుర మేల్కొనుము నీవు ♦ నియమితపదులన్
తద్దయు నొనరిచి పదపడి
ముద్దుగ తలిదండ్రులకును ♦ మొక్కు కుమారా. 2

క. తల్లియె నీకిల దైవము
తల్లియె యారయఁగ కల్ప ♦ తరువీమహిలోన్
తల్లియె కనకపుగని యా
తల్లిని గొల్వంగవలయు ♦ దయను కుమారా. 3

క. నీకై నోములనోచెను;
నీకై వ్రతములను జేసె; నీకై ధరణిన్
లోకైక పూజ్యగొలిచెను
ప్రాకటముఁగ నీదుతల్లి ♦ బాలకుమారా. 4

క. తొమ్మిది మాసంబులు, గ
ర్భమ్మున నిను మోచి గనియె ♦ పరమప్రీతిన్
ఇమ్మహి నీ సుఖదుఃఖము
లెమ్మెయి నారయుచు జనని ♦ హితసుకుమారా.

క, అప్పటినుండియు మోదము
యుప్పతిలందల్లి నిన్ను ♦ యోదార్చుచు, నె
ల్లప్పుడు కౌగిలి వీడక
నిప్పుడమిని ప్రేమబెంచె ♦ నెఱుగుకుమారా. 6

క. చన్నిచ్చి నీళ్ళుబోసియు,
కన్నారగ చిన్నిచేత ♦ గాందియతొట్లన్
మన్ననిడి జోకొట్టియు
నిన్నశిశుబెంచె తల్లి ♦ నిజము కుమారా. 7

క. చిన్నితనమ్మున నీకై
యెన్నగశక్యంబు గాని ♦ యిడుమలబడి, నిన్
మన్ననల సాకి పెంచెను;
యన్నా! నీతల్లియామె ♦ నరయుకుమారా. 8

క. కడుపరసి యన్నమిడియెను;
ఒడలరయుచు నీళ్ళుబోసె ♦ యోపికతోడన్
బడలికనుదీర్చె; తల్లికి
పుడమిని యీడెవరు ! తలంప ♦ ముద్దుకుమారా. 9

క. చలిజ్వరముల కనుబాధల
తలనొప్పుల నీవు యడల ♦ తల్లియుగుండెన్
ఇలనీ కన్నను హెచ్చుగ
తలపుముర్రా దీని మదిని ♦ ధాత్రికుమారా. 10

క. ఎన్నివిధాలగ సాకియు
నిన్నింతగఁ జేసె తల్లి ♦ నిక్కము గనుమా
మన్ననల నామె నరయుచు
పున్నెంబుల గట్టికొనుము ♦ పుడమికుమారా. 11

క. పుట్టిన యాదిగఁ దండ్రియు
నట్టన సుఖదుఃఖమరసి ♦ నెయ్యంబున, నిన్
గొట్టక తిట్టక వలసిన
పుట్టంబుల గట్టనిచ్చె ♦ ముద్దుకుమారా. 12

క. పెట్టగ భూషణముల నీ
కెట్టెటొ కష్టంబులంది ♦ యిలదెచ్చెను, నా
పట్టియటంచును ప్రీతితో
దిట్టంబుగ యతనిఁ గొల్వు ♦ ధీసుకుమారా. 13

క. వలసిన తినుబండములను,
వలసిన టోపీషరాయి ♦ వాహనముల, నా
టలకై పీపీలను, బం
తులనారసి దెచ్చిపెట్టె ♦ దుడ్డుకుమారా. 14

క. అంగళ్లయందు దొరికెడి
రంగుల బొమ్మలను మరియు ♦ గరములు, బొ
బొంగరముల, గోళీలను,
యుంగరములనీకు దెచ్చు ♦ సర్వకుమారా 15

క. చదివిన చతురుండగునని
చదివించను దినము పాఠ ♦ శాలకనుపుదుర్
ఎదివలసిన నద్దానిని
మదిదెలియుచు దెచ్చియిచ్చు ♦ మంచికుమారా. 16

క. పలకలను, పుస్తకంబుల
బలపంబుల కాగితముల ♦ వ్రాయుంగను, పె
న్సిలులన్ దెచ్చియొసంగను
కులదీపకుఁడంచుఁదండ్రి ♦ కూర్మికుమారా. 17

క. 'నాకొడుకు చతురుఁడగునని'
యేకొంతయు లేకనతము ♦ నింపుదలిర్పన్
నీకొఱకు ద్రవ్యమెంతయొ
ప్రాకటముగ ఖర్చుపెట్టు ♦ బాలకుమారా. 18

క. ఇట్టి తలిదండ్రులారయ
పుట్టించిన దేవుకన్న ♦ భువి పెద్దలు, నీ
వట్టిటులాడక వారిని
నెట్టన సేవింపుము భక్తి ♦ నిజముకుమారా 19

క. ముది ముది వయసునవారలు
ముదనాచుఁ జలిచేత పడఁకు బడుగిడ లేకన్
కదలుచునుండఁగ, నిన్నే
మదినమ్మిక యుంచు మిగుల ♦ మంచికుమారా. 20

క. కనుగానక, విననేరక
తనువున సత్త్వంబులేక ♦ కపియించుదరిన్
అనువున సంపాదించియు
వినుగారిని సాకవలయు ♦ ప్రియసుకుమారా. 21

క. ముక్కాలిముదుసలుల, నీ
చక్కజముగ సేవజేసి ♦ యవనిఋణంబుల్
దిక్కనయంతగ దీర్పుము ;
చక్కగనీకబ్బు ముక్తి ♦ సత్తుకుమారా. 32

క. మునుకౌశికుఁడను విప్రుఁడు
జనివనమున కందుతపసు ♦ నల్పియు మోక్షం
బును బొంద జాలడయ్యెను ;
మనమున జననీ జనకుల ♦ మఱచె ! కుమారా. 23

క. తుది యింటికేగి యాతఁడు
మదిలో సద్భక్తిఁదలఁచి ♦ మమతతో వారిన్
కుదురుగ సేవించెను; నీ
వదియొదలఁచి గొల్వవారి ♦ నార్యకుమారా. 24

సోదర సోదరీప్రేమ.

క. ఒక్క కడుపునను బుట్టితి
రొక్క మృదుల తల్పమందు ♦ నుండితిరరయన్
రొక్క చనుబాల బెఱిగితి;
రొక్క గృహమునను మెలగితి ♦ రుర్వికుమారా. 25

క. ఆటల పాటల మీరలు
పాటవమునగూడి యెపుడు ♦ బాల్యమునందున్
నీటున కాలము జననీ
వీటున కడపితిరి ; ప్రేమ ♦ వెలయకుమారా. 26

క. అప్పటి సౌహృదయంబుల
నప్పటి సుప్రేమములను ♦ నౌదార్యములన్
ఇప్పటి కప్పుడె మఱువగ
నెప్పాటను నర్హమౌనె? ♦ ఇలనుకుమారా. 27

క. పుట్టగ పుడమిని సోదరు
లట్టిట్టుగ గడచిపోవ ♦ నగుదురు శత్రుల్
నెట్టన యను సామెతలకు
గట్టిగ గురియగుచునుంద్రె? ♦ ధాత్రికుమారా. 28

క. పుడమిని పుట్టుటయాదిగ
మడియుట వఱకీరు స్నేహ ♦ భావముమెఱయన్
నడువవలె; యఖిలపనులను
గడవఱకును జేయవలెను ♦ గనుముకుమారా. 29

క. జగడముల సేయవలదు
జగతిన్ సోదరులతోడ; ♦ జననీ జనకుల్
వగలన్ గుందఁగ జేయకు
నగు బాట్లకు పాలుగాకు ♦ నమ్ముకుమారా. 30

క. అక్కల చెల్లెల యెడలను
మక్కువతో మెలఁగుచుండు ♦ మేదినివారల్
ఎక్కువ కాలము నీకడ
నిక్కముగా నిలువరయ్య ♦ నీతికుమారా. 31

క. కొన్నాళ్ళకు సిరి కలిగిన
చిన్నయనుఁగు సోదరులను ♦ క్షితి మఱువక, నీ
యన్న తెఱఁగెఱిఁగి వారల
మన్నించుచు నుండుమిదియె ♦ మతముకుమారా. 32

క. సోదరులతో వైరంబులు
మేదిని వహియింపవలదు; ♦ భేదము లేకన్
ప్రోదిగ వారిని జూడుము
సాదరమున నాదరించి ♦ నతముకుమారా. 33

క. ధరసంగీభావంబున
కరమరుదుగ మీరు మెలఁగ ♦ ధాత్రీస్థలిలోన్
పెరవారు మిమ్ము జెనకరు;
త్వరలో కార్యంబులగును ♦ బాలకుమారా. 34

విద్యాభ్యాసము.

క. వేకువనె లేవవలయును
ప్రాకటముగ చదువులెల్ల భద్రిమొనర్పన్
ఆకాలంబునకిల, మరి
యేకాలము సాటిరాదు ; యెఱుగుకుమారా. 35

క. బడిలోన సద్దుచేయక
జడమతివై, బుద్ధిగల్గి చప్పున పాఠం
బిడువక వల్లించుము ; నీ
కడరు శుభావళులు ధాత్రి నార్యకుమారా. 36

క. బలపముల పుస్తకంబుల
నిలసతతము పాడుజేసి యెప్పుడు యింటన్
తలిదండ్రుల వేధింపకు
మలిగిన కొట్టుదురువార లవని కుమారా. 37

క. ఇచ్చినవస్తువులన్నిటి
మెచ్చుగ భద్రంబుజేసి మించిన ప్రీతిన్
హెచ్చరిక వాడవలయును
విచ్చలవిడివేయవలదు ; వినుముకుమారా. 38

క. పంతులు బడిలేకుండిన
నింతయు దలపకను పాఠ మేమఱకుండన్
సంతసమున వల్లించుము ;
మంతనమున గురుడు మెచ్చు; మహిని కుమారా. 39

కుమారశతకము.

క. అల్లరి పిల్లలఁ గూడుచు
నల్లరి సంచారము ; నారి ♦ కల్లిన బుద్ధిన్
జెల్లముగఁ జెప్పి, గురువుల
యుల్లంబున నొచ్చ పలుకకు ; ముద్దు కుమారా. 40

క. సహపాఠకులతో స్నేహము
సహియించుచు నీకు నాని ♦ బాంధవులన్
యహరహము దలిసికొంచును
సహనమున భరింపవలయు ♦ జక్క కుమారా. 41

క. ఉదయమున లేచి దేవుని
మదినెన్నఁగవలయు నీవు ♦ మానితభక్తిన్
ముదమలర తోడిబాలుర
సదయతఁ జూడంగ నొప్పు ♦ సతము కుమారా. 42

మంచిగుణములు.

క. దొంగతనంబులు సేయకు;
వెంగలివై వారుగనిన ♦ విడువరు నిన్నున్
రంగుగ యనుమానింతురు
సంగతి విడి చెదరుతోడి ♦ సఖులు కుమారా. 43

క. బడిలోన తోడిబాలురు
విడిచిన వస్తువులవేని ♦ వెసదాచకు, ని
న్నడిగిన సత్యము జెప్పుము
నుడువకు చెడుభాషణముల ♦ యుర్వికుమారా. 44

క. జగడముల నేయఁబోకుము
మొగతాళికైన టక్కులెపుడాడకు ♦ మి
జ్జగమున వెలసిన వెలుఁగుచు,
సుగుణంబుల నేర్వవలయు ♦ శూరకుమారా. 45

క. దారుల దిరిగెడి జంతుల
కారుణ్యము లేశమైన ♦ గల్గక జాలన్
బారఁగ ద్రోలకు ! నీకది
ధారుణి పాపంబుదెచ్చు ♦ తప్పకుమారా. 46

క. గిల్లిన కొట్టిన తిట్టిన
యుల్లంబది తల్లడిల్లు ♦ నుర్వీస్థలినీ
వల్లన దెలియుచు దీనిని
చల్లగ ప్రాణులను జూడు ♦ సతము కుమారా. 47

క. బీదల సాదల జూచిన
నాదరమున వారిజూడు ♦ నలుగక ప్రేమన్
వేదనమున సాయమొనరిచి
వేదనలను దీర్పజూడు ♦ వినుము కుమారా. 48

క. కష్టములు కలిగినప్పుడు
ఇష్టముతోఁ పరగవలయు ♦ నేకాలమునన్
కష్టములు పడ్డనరులే
శిష్టులు ధరదీని వినుము ♦ చిన్నికుమారా. 49

క. ధనవంతుల బిడ్డలుధర
దినుచాటిని జూచి వాని ♦ దినఁగోరకు ; వా
రనయము గట్టెడిబట్టల
మనమునగట్టంగమాను ♦ మహినికుమారా. 50

క. సజ్జన్నము, కొఱ్ఱన్నము
గోజ్జన్నము, లేక వృత్తి ♦ కూడో, నేదో
మజ్జిగయో, తాగిధరనీ
బొజ్జను నిండించి తృప్తి ♦ పొందుకుమారా. 51

క. సోమరివై పగలెల్ల, యం
దేమఱచియున్న నిద్ర ♦ నిద్దరయందున్
బ్రేమమున నోర్కు మభ్యా
సమయిన వీడంగ రాదు ♦ జగతికుమారా. 52

క. పని చేఱనవలెగ్గు; దేహం
బనవరతము భారమౌను ♦ హర్షంబడగున్
కనుచూపు మాంద్యమౌ; పగ
టినిద్రమిగుల వెతలగును ♦ భువికుమారా. 53

క. సత్సహవాసము జేయుము
యుత్సాహము సద్గుణంబు ♦ లోర్పును సిరియున్
కుత్సితములు లేకునికియు
వత్సా ! నీకడరుచుండు ♦ వసుధకుమారా. 54

క. సిగరెట్లను బీడీలను
పొగచుట్టలను వాడవలదు ♦ బుద్ధియు చెడునె
మొత్తగమును కిళ పీడంగను
జగతిన్ నశియించుమి యెల్ల ♦ జనులు కుమారా. 55

ఆరోగ్యభాగ్యము.

క. హితమగు నాహారంబుల
మితముగ భుజియింపు మెపుడు; ♦ మించినప్రీతిన్
సతతము పండినపండ్లను
క్షుతినిన్ భక్షింపుమేలు ♦ చిన్ని కుమారా. 56

క. రోగములు ప్రబలుచుండిన
క్రాగిన నీరంబుద్రావు ♦ రాత్రిని సతమున్
బాగుపడు నీదు దేహము
జాగులు సేయంగవచ్చు ♦ జ్వరము కుమారా. 57

క. గాలియె ప్రాణాధారము
గాలియె లేకున్న జంతు ♦ గణము నశించున్
మేలయిన వాయువెప్పుడు
చాలగ పీల్వంగవలయు ♦ జగతి కుమారా. 58

క. పడకగది తలుపులెప్పుడు
విడువగ జనురాత్రులందు ♦ విడువక యున్నన్
చెడిపోయి యున్న వాయువు
కడునిడుముల దెచ్చిపెట్టు ♦ కనుము కుమారా. 59

క. ప్రతిదినము స్నానమొనరిచి
యతిశుభ్రముగాగ నీదు ♦ నవయవములన్
సతతము యుంచుము; తైలము
ప్రతివారము శిరముకుబెట్టు ♦ మంచికుమారా. 60

క. నీతోడుగు బట్టలన్నిటి
ప్రతిదినమును చక్కజేసి ♦ మలినము లేకన్
సతతము ధరియించుము; ధర
నతిమంతుడ వంద్రు నిన్ను ♦ మంచికుమారా. 61

క. చల్లని ప్రొద్దుల నెప్పుడు
పిల్లలతో పలువిధాల ♦ ప్రియమగు నాటల్
యుల్లము హర్షము జెందగ
మెల్లన నాడంగవలయు ♦ మేలుకుమారా. 62

క. నిద్దుర రాత్రులయందుల
శ్రద్ధయునొనరింపవలయు ♦ దగినంతగ, ని
కద్దియె బలమొసంగును ; మా
నిద్దుర చెడ, రోగమబ్బు ♦ నిజము కుమారా. 63

దైవభక్తి.

క. ఎండనొసంగను సూర్యుని
దండిగ వెన్నెల నొసంగ ♦ దగ చంద్రుని, ని
ఖండగ భూమిని దేవుండు
నిండుదయను నీకొసంగె ♦ నిజముకుమారా. 64

క. రాత్రుల గగనంబందున
చిత్రముగా ఋక్షములను ♦ చిత్రించుచు, మా
నేత్రముల కమితహర్షము
ధాత్రనియొసరించు ; దేవు ♦ తలపుకుమారా. 65

క. చల్లని పవనంబును ధర
వెల్లనవీవంగఁజేసి ♦ మేలగు హర్షం
బల్లనకొనఁగుచును ధాత్రిని
మెల్లఁబొసఁగఁజేసె ; గుణని ♦ మొక్కుకుమారా. 66

క. శుకపికశారిక నికరము
రకరకములగీతములను ♦ శ్రావ్యముగాగన్
సుకముగ వినుపించును న
మ్మకముగ; దేవు ♦ బొగడవలెను ! సుకుమారా. 67

క. ఫలములకై తరుగుంపుల
జలములకై మేఘములను ♦ శర్కరనిక్షీరం
బులకై గోవులవితతిని
ఇలనీకొరకై సృజించె ♦ నెలమి కుమారా. 68

క. తియ్యని జలముల దప్పికి
నెయ్యంబున తీపుపండ్ల ♦ నీయాకలికిన్
చయ్యనసిద్ధంబుగయొ
య్యొయ్యడలను బెట్టెనీకు ♦ నెలమి కుమారా. 69

క. పలురకముల ధాన్యంబుల
పొలములపండింపఁజేసి ♦ ప్రోదిగ నీయా
కలికిలనుంచెను దేవుఁడు;
తలపుముగా యతని సత్వము ♦ దయనుకుమారా. 70

క. అరటుల, మామిడులను, యం
జూరములను, పనసద్రాక్ష ♦ జొంపంబుల, ని
ద్ధరకలుగఁజేసె నీశ్వరు
సరిమెన్నఁగ ? యతని గొలువు ♦ జగతికుమారా. 71

క. మల్లెలు, జాజులు, గోజులు
మొల్లలు సంపంగులాది ♦ పుష్పావళులన్
సల్లలితంబుగ తరులను
కొల్లగసృజియించె దేవు ♦ గొలువుకుమారా. 72

క. నేత్రానందకరంబౌ
చిత్రవిచిత్రకుసుమముల ♦ చిన్నెలువన్నెల్
చిత్రములౌ పులుగుల, నీ
ధాత్రిని సృజియించె దేవు ♦ తలపుకుమారా. 73

క. తమ్ములనన్నల సఖులను
యమ్మలనాయనను చిన్ని ♦ యక్కలనీకున్
ఇమ్ముగ నొసఁగెను దేవుఁడు
నెమ్మనమున యతనిగొలువు ; నీవు కుమారా. 74

క. తెలియని విషయంబుల ధర
తెలిపింపఁగ జక్కఁగాను ♦ తెలిసినవారిన్
ఇల సేవారకై పంపుచు
తెలివిని రాజిల్లఁజేయు ♦ తెలియ కుమారా. 75

క. ప్రతిఫలమాసింపక, స
న్మతితో సౌఖ్యంబులొసఁగి ♦ మముఁ గన్నెపుడున్
హితమతి యరయుచునుండుము
సతతము నీశ్వరుని గొలువు ♦ జగతి కుమారా. 76

క. నిద్దురఁ జెందెడివేళల
నెద్దియు బాధింపకుండ ♦ యింపుదలిర్పన్
ముద్దుగ నీశ్వరు మనమున
తద్దయు ధ్యానింపవలయు ♦ ధరణికుమారా. 77

క. ఈశ్వరు గొలిచినవారికి
విశ్వంబున యతడొసంగు ♦ వివిధార్థములన్
శాశ్వతమాయానందము
విశ్వాసముతోడ; దీని ♦ వినుము కుమారా. 78

గురుభక్తి.

క. అజ్ఞానమనెడి తిమిరము
విజ్ఞానంబనెడి జ్యోతి ♦ వెలిదోలి ధరన్
సుజ్ఞానబోధ సలిపియు
ప్రజ్ఞాన్వితుఁ జేయు గురువు ♦ బాలకుమారా. 79

క. సన్మార్గు వేటులబంగా
రమ్మును నాస్వాదజేసి ♦ రాధాకృష్ణున్
ఇమ్ముగ దీర్చును కంఠసి
సమ్మానమున జనులు మెచ్చ ♦ జగతి కుమారా. 80

క. అక్కఱతో నుపాధ్యాయులు
చెక్కిన చందనలబొట్టి ♦ ప్రీతినలిర్పన్
మక్కువ గరపును విద్యల
చెక్కుంటిని బాలకులకు ♦ ప్రియము కుమారా. 81

క. 'శాస్త్రమ్ముల నుపాధ్యాయులు
శిష్టుడు' గురియందు యతని ♦ దిట్టకు; ధరణిన్
శిష్యుని రంజించియు జే
ప్పుదురు యాత్రయని విద్య ♦ వచ్చు కుమారా. 82

క. ధర గోకులమ్ముననొక
మొకుక, సమస్తంబు విడిచి ♦ యెలుగ కవిద్యల్
గురికిగ్గి పూజసేయుడే !
గురుపులమును బొమ్మకొంకు ♦ కూర్మికుమారా. 83

క. గురుభక్తి కలిగియుండిన
పరిపూర్ణ సువిద్యలంది ♦ పాండిత్యంబున్
ధర గడన సేయువచ్చును;
కరుణాన్వితదృష్టి చేసి ♦ గనుము కుమారా. 84

'గురుభక్తి యనిన గురువుల
చరణంబుల మ్రొక్కి కపట ♦ సాహానచేతల్

ధర జేయుట కాదుసుమా!
పరిపూర్ణపు చిత్తశుద్ధి ♦ భాగుకుమారా. 35

క. గురువులమెడ సద్భావము,
కరమను రాగంబు ప్రీతి ♦ గౌరవములు, సి
ద్ధప్రేమాతిశయంబులు,
మఱియాదలు, నేర్పవలయు ♦ మంచికుమారా. 36

క. గురువులకడ వినయంబున
ధరమొలఁగుచు భక్తితో న ♦ తంబును వారికిన్
కరమాదరించ వలయును
విరసంబులు పల్కజనదు ♦ వినుము కుమారా. 37

క. తగువేషము తగు పలుకులు
తగువినయము భక్తియును ♦ తగు సంకల్పమున్
తగు భూతదయయు ధాత్రిని
తగుదగురాసికి ; చిన్ని ♦ తనయకుమారా. 38

క. తనకన్నను తెలిసిన వా
రనుచును గురువులఁ గలఁచి, యు ♦ హంభావములన్
మనమున నిడి, విద్యల నే
ర్చిన లెస్సగ బట్టువడను ♦ క్షితిని కుమారా. 39

క. నీకున్ దెలియనిదానిన్
ప్రాకటముగ జెప్పనేర్చు ♦ వరగురు జెలిమిన్
యాకలిగొని నేర్వుము ; న
మ్మకముగ చతురుండవగుదు ♦ మంచికుమారా. 90

క. నీ మందిరమున గురువులు
యే వరకనుజూచునంత ♦ నెప్పుడు గానన్
భూమిని సుఖరాజ్యంబుల నే
ప్రేమంబున నేర్పవలయు ♦ ప్రియసుకుమారా. 91

క. గురువుల సమ్ముఖమున, యు
ల్లరిపలుకుల పలుకఁ జనదు ; లాలితమాన
ర్హ్యరవంటి సభాసమయముల
నెర పల్కుట నేర్వవలయు ♦ దయసుకుమారా. 93

క. బొమ్మాటములు, గోలీలను
నిమ్మగ బంతులను బట్టి ♦ నెండాడక, శ్రే
యమ్మనగుగుణములు పు
స్త్రమ్ముల నేర్వంగవలయు ♦ దయసుకుమారా. 93

క. ఎప్పటి పాఠంబుల నీ
వప్పటికప్పటికె నేర్చి ♦ యనుగులు మెచ్చన్
జెప్పవలె నయ్యవారల
కొప్పిదముగ యుతించు మెచ్చ ♦ సుర్య్యకుమారా. 94

క. ఎదురుబడి మాటలాడకు
చదువుల నేర్పించు గురుల ♦ పరసలు వారల్
మదియలుగ చెడుకుర్కులగుదు
సదనంబున తిట్లగలుగు ♦ జగతికుమారా. 95

క పంతులు చెప్పెడు నీతుల
మంతనమున బాగ దెలిసి ♦ మర్యాదలరన్

సుంకేయిన వానిదప్పక
సంతసమున నడపుమంకు ♦ బాలకుమారా. 96

క. గురుపదవి చాల కష్టము
ధరవిద్యల నేర్ప ♦ నేవి దొరుకుల గడపున్
గురు ఋణమును దీర్ప వశమా ?
వారి బాగులకైనను దీవి నరయు కుమారా. 97

క. అగపడి తండ్రి పంక్తి జేసియు
ధర మానవకు వసతి నొసంగ్ర ♦ విజ్ఞత జూపన్
నరి ; మరియు గురు ఋణంబును
గురు దక్షిణనిచ్చి దీర్చి ♦ కొనుము కుమారా. 98

క. గురువిల (గండిపి) నగానుకు
కరమునకుగ నతని సేవ ♦ గావింపదగున్
నరవరుల కెవరికైనను ;
పరిపూర్ణ కటాక్షమబ్బ ♦ బాలకుమారా. 99

క. బాలురకై యీ శతకము
గూళిహాక్ కృష్ణాత్య ♦ పుత్రికుం డనరక్తిన్
లాలితముగ వ్రాసె; 'యెహోవా
బలిశర్మ యనంగ పేరు ♦ బాలకుమారా. 100

కుమారశతకము సంపూర్ణము.

ఓం. శాంతిః. శాంతిః.

రామానుజ ముద్రాక్షరశాల. ఏలూరు, పవరుపేట.

తప్పొప్పుల పట్టిక.

:o:

పేజీ.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
1	11	మొక్కు	మ్రొక్కు
3	21	పెల్లి	పెట్టి
4	3	రకముల	రకరకముల
5	20	కుచుంక	కుచుంగ
7	18	సంశ్రీ	సంక్షే
9	4	గురువుల	గురువులు
10	16	యేదఊన	యేదయిన
,,	19	పరగవలయు	పడగవలయు
14	3	ఋకీలములను	ఋక్షములను
,,	8	నొసంగుమును	నొసంగును
17	7	దలిర్పరన్	గలిర్పగ
,,	15	రమెయుంగక	యమెయుంగగ
18	18	నిడి	విడి
19	15	నప్పటి	వప్పటి

13489